# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.

## 'ఆత్మకు భంగము కలిగించుట' ( BREACH IN THE SPIRIT)

జాయిసీ మోరిస్ By Joyce Morris 12/02/2005

దేవుడు అద్వితీయుడుగా చెప్పబడి యున్నాడు. దురదృష్టవ శాత్తు మన జీవితములోని ప్రతి భాగము లోను ఆయన అద్వితీయుడుగా ఉండుటలేదు. మన జీవితములోని ఒక ప్రత్యేకమైన భాగములో ఆయన "అద్వితీయుడు" గా ఉన్నట్లయితే మనము పరిపూర్ణులమై ఉండేవారము అని ఆయన నాతో చెపియున్నాడు. అందుకు నేను ఆయనతో " ఏ భాగము ప్రభువా '' అని అడిగితిని. " నీ సంభాషణలో, నీ మాటలలో! అది నీ నాలుక యందున్నది జాయిసీ'' అని ప్రభువు చెప్పియున్నాడు.

మనము క్రీస్తు శిష్యులముగా పరిగణించబడి యున్నాము. దాని అర్థము యేమనగా మనము " క్రమశిక్షణ'' కలిగియుండ వలసి ఉంది. క్రమశిక్షణ అనేది సులభమైన విషయం కాదు. మనము మన ఆలోచనలలో, మన సంభాషణలో క్రమశిక్షణ తప్పని సరిగా అవసరమై ఉంది. పరిస్థితులు జీవాన్ని ప్రసాదించలేవని చాలా సార్లు మనం అంటూ ఉంటాము. మనము సృష్టికర్తలం అనే విషయాన్ని అవగాహన చేసుకోవాలని దేవుడు కోరుచున్నాడు. మనము ఆయనతో సహా సృష్టికర్తలం. దేవుడు ఆలోచనలు మాటల ద్వారా ఆదిలో ఈ సృష్టిని సృష్టించాడు. దేవుడు కలుగు గాక అన్నాడు, కలిగింది. ఆయన కలుగు గాక అని మాట్లాడేముందు దాని గురించి మొదట ఆలోచన చేసియున్నాడు. ఆయన సృష్టించిన ప్రతీది మొదట ఆలోచనతో ప్రారంభమైనది, ఆయన ఆలోచించిన ప్రతీది పలుకగానే కలిగింది.

2000 సంవత్సరాల క్రితం ఆయన శిష్యులను ఆశ్చర్య చకితులను చేసిన విషయాన్ని నీకు నాకు కూడా ఆయన రుజువు చేస్తున్నాడు. ఆయన ఒక చెట్టు వద్దకు వచ్చినప్పుడు ఒక్క పండు కూడా దాని మీద లేకపోవడంతో నీవు శపించబడి ఇకమీదట ఎన్నటికిని నీవు ఫలించవు అని ప్రభువు చెప్పియున్నాడు. ఆ తరువాత రోజు ఆయన శిష్యులు అదే చెట్టు దగ్గర నుండి నడిచి వెళ్ళుచున్నప్పుడు ఆ అంజూరపు చెట్టు వేళ్ళు మొదలుకొని ఎండిపోయి యుండుట చూచిరి. యేసు మాటలో శక్తిని వారు చూడ గలిగారు.

యేసు క్రీస్తు నోటనుండి వచ్చే ప్రతి మాట దేవుని ఆత్మనుండి వచ్చినది. యోహాను 6: 63 లో యేసు ఈ విధముగా చెప్పియున్నాడు. **" ఆత్మయే జీవించి జీవింప చేయుచున్నది, శరీరము కేవలము నిష్ప్రయోజనము. నేను మీతో చెప్పియున్న మాటలు ఆత్మయు జీవమునై యున్నవి''** ఇక్కడ యేసు మాట్లాడుచున్నది ఏమనగా మన సొంత ఆలోచనను బట్టి అనగా లోక సంబంధమైన ఆలోచనను బట్టి మనము ఏమి మాట్లాడుచున్నామో, దేవుని ఆత్మ వలన యేసు ఏమి మాట్లాడియున్నాడో రెండింటికి మధ్య బేధమును మనము అవగాహన చేసుకోవాలని ఆయన చెప్పుచున్నాడు. శరీరము నిష్ప్రయోజనమని అది నిత్య మరణమును పునరుత్పత్తి చేస్తుందని మనము అవగాహన చేసుకోవాలి. శరీరము లేదా లోక సంబంధమైన మనసు చేసే ఆలోచనలు, మాటలు లేదా క్రియలు జీవమును ఉత్పత్తి చేయులేవు. ఎందుకనగా ఇంద్రియ సంబంధమైన మనసు మరణమునకు దారితీయును.

దీనికి విరుద్ధమైనది క్రీస్తు మనసు

ఇది నిజమైనది, జీవము కలది. క్రీస్తు మనసు నుండి కలిగే ఆలోచన యైన, మాటయైన, క్రియయైన అవి జీవమును కలిగిస్తాయి. ఇది ఖచ్చితంగా మనము అర్థం చేసుకోవలసి ఉంది. ఎందుకనగా మనము మాట్లాడేది, చేసేది కూడా మొదట ఆలోచన నుండి వస్తుంది. ఈ ఆలోచన జీవానికి మరణానికి మధ్య తేడాను తెలియ చేస్తుంది.

కొన్నిసార్లు మనము ఆలోచించకముందే మాట్లాడుతూ ఉంటాము. మనము తొందరపాటు నాలుకలు కలిగియున్నాము. ద్వితీయోపదేశకాండము 30:19-20 వరకు ఈ విధముగా ఉంది. **"నేడు జీవమును మరణమును, ఆశీర్వాదమును శాపమును నేను నీ యెదుటను ఉంచి, భూమ్యాకాశమును మీమీద సాక్షులుగా పిలుచుచున్నాను. నీ పితరులైన అబ్రాహాము ఇస్సాకు యాకోబులకు ఆయన ప్రమాణము చేసిన దేశములో మీరు నివసించునట్లు యెహోవాయే నీ ప్రాణమునకును నీ దీర్ఘాయుష్షుకును మూలమై యున్నాడు. కాబట్టి నీవును నీ సంతానమును బ్రతుకుచు, నీ ప్రాణమునకు మూలమైన నీ దేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన వాక్యమును విని ఆయనను హత్తుకొనునట్లును జీవమును కోరుకొనుడి."** (క్రీస్తులో, క్రీస్తుద్వారా మన వారసత్వమును గురించి ఆయన మాట్లాడు చున్నాడు.) మన శరీర అవయవాల్లో నాలుకను స్వాధీనపరచుకోవడం చాలా కష్టము. జీవమా? మరణమా అనేది నాలుక వశములోనే ఉన్నది. దేవుని ఆత్మ లేదా క్రీస్తు మనసుకు లోబడినప్పుడు జీవపు శక్తిని కలిగి ఉండగలము. ఇంద్రియ సంబంధమైన మనసుకు లోబడినప్పుడు మరణపు శక్తిని కలిగి ఉంటాము.

నాలుక ముల్లు వంటిదని అది కత్తిపోటు లాంటి మాటలతో మనసులను గాయపరుస్తుందని నీకు తెలుసా? కొంతమంది వారి జీవితాలలో వారికి కలిగిన భయములు, అవమానములు, వ్యతిరేకతలను బట్టి ఇతరులను బాధకు గురిచేస్తారు. కొంతమంది వారు ఇతరులకు కలిగిస్తున్న నష్టాన్ని గ్రహించలేని స్థితిలో ఉంటారు. కొంతమంది తల్లిదండ్రులు వారి పిల్లలను వారిలో ఏ మంచి లేదు, వారు ఎందుకూ పనికిరారు అని నిందిస్తూ ఉంటారు. ఈ మాటలు సంవత్సరాలు తరబడి వారి మనసుల్లో గాయపు మచ్చల్లా నాటుకుపోయి ఉంటాయి. వారిని గురించి తల్లిదండ్రులు ఏ విధముగా మాట్లాడి యున్నారో అదే నమ్ముతూ వారు పెరిగి పెద్దవారవుతారు. వారి జీవిత కాలమంతటిలో వారి గురించి ఇతరులు ఏమి చెప్పియున్నారో దాని ప్రభావానికి వారు గురియైపోతూ ఉంటారు.

దురదృష్టవశాత్తు మన నాలుకలు పూర్తిగా దేవుని స్వాదీనములోనికి వెళ్ళడం లేదు. మన నాలుకలు పూర్తిగా ఆయన స్వాధీనములో ఉన్నట్లయితే ఆయన ఏమై యున్నాడో ఆ పరిపూర్ణతను కలిగియుండే వారము. ఈ భాగమును చదివేముందు ఇంకా ఎక్కువ అవగాహన పొందునట్లుగా దయచేయమని ప్రభువును అడిగాను. జీవితములో మనకు అవసరమైన ప్రతీ దాని కొరకు ఇది ఒక తాళపు చెవిగా నేను చూడగలిగాను. దేవుడు మాట్లాడిన ప్రతి విషయము కూడా సత్యమైనది.

గతించిన రెండు సంవత్సరాలలో లోకంలో ఉన్న ప్రజల వ్యవహారములు ప్రత్యేకముగా వ్యాపారస్తులను బట్టి నేను అనేకమైన విషయములను నేర్చుకున్నాను. మానవుడు సత్యము విషయమై కొద్ది జాగ్రత్తను మాత్రమె తీసుకుంటాడు మరియు కొంతమంది సత్యమును చెప్పకుండ అబద్ధమునే చెప్తారు. చాలా మంది ప్రజలు సత్యమును ఇష్టపడరు అంతేకాకుండా సత్యము చెప్పేవారిని ఇష్టపడరు! కొంతమంది మీ కళ్ళల్లోకి చూస్తూనే అబద్ధమును చెప్పగలుగుతారు. ఈ ప్రపంచము ఎంత దుర్నీతిలోనికి వెళ్ళిపోతుందో దేవుడు నాకు చూపించియున్నాడు.

గతంలో ఒక వ్యక్తిని అతను మాటలను బట్టి నీవు నమ్మిక కలిగి

యున్నావు. ఒక మనిషి మాట అతని ప్రమాణము లేదా అతని ఒప్పందము అయి ఉంటుంది. ఆ ఒప్పందము మీ ఇద్దరు అర్థం చేసుకుని దానిని నిర్వహించుటకు కట్టుబడియున్నారు. అయితే ప్రస్తుతము, చట్టబద్ధంగా కట్టుబడి ఉండవలసిన వ్రాతపూర్వక ఒప్పందము కూడా కొంతమందికి చాలా స్వల్పమైనదిగా ఉంటుంది. ప్రజలు వారు చేసుకున్న ఒప్పందము నుండి బయటకు రావడానికి కారణాలు వెతుక్కుంటూ అవకాశము వచ్చినప్పుడు వారి వారి ఒప్పందమును నిర్వహించకుండానే విరమించుకుంటున్నారు.

ఏ విధమునైన, దేవుడు ఆయన హృదయానుసారులుగా ఉండి, సత్యమును ప్రేమించే నీతిమంతులను లేవనెత్తుచున్నాడు. ఈ దినమే, ఈ భూమిమీద అలాంటి వ్యక్తులుగా మనలను లేవనెత్తుచున్నాడు! భౌష్యా కొన్నిసార్లు నీవు దేవుని విధానములో లేకపోవడం వలన నిన్ను బట్టి నీవే విసుగు చెందియుండవచ్చు. నీవు ఆలాగు గనుక ఉన్నట్లయితే ఇది నీకు మంచి సమయం. దేవుడు నీకు ఈ విషయాన్ని తెలియ చేస్తున్నాడు కాబట్టి ఆయనతో ఏకీభవించు. ఆయన నాతో ఈ విషయములు చాలా స్పష్టముగా మాట్లాడు చున్నాడు. కొన్ని వారముల క్రితం నేను ప్రభువుతో ఈ అంశము మీద పరిచర్య చేయడం నాకు ఇష్టం లేదు ప్రభువా అని చెప్పాను.

( చూడండి, దేవుడు నాకు బోధిస్తున్న ప్రతి అంశమునందు నేను నడువవలసి ఉంది అని నేను తెలుసుకున్నాను. దాని అర్థము ఎక్కువ బాధ్యత కలిగి యుండుట. మనము అవగాహన చేసుకుని నేర్చుకున్న ప్రతి విషయమునందు మనము నడువ వలసి ఉంది ). గత కొన్ని నెలలుగా దీనిని గురించి నేను ఆలోచిస్తూ ఉన్నాను. దేవుడు మన మాటల విషయమై తీర్పు తీర్చబోతున్నాడు. మత్తయి 12: 33-37 వరకు ఈ విధముగా ఉంది. **“ చెట్టు మంచిదని యెంచి దాని పండును మంచిదే అని యెంచుడి, లేదా చెట్టు చెడ్డదని యెంచి దాని పండును చెడ్డదే అని యెంచుడి. చెట్టు దాని పండు వలన తెలియబడును. సర్ప సంతానమా, మీరు చెడ్డవారై యుండి ఏలాగు మంచి మాటలు పలుకగలరు? హృదయమందు నిండియుండు దానిని బట్టి నోరు మాటలాడును గదా! సజ్జనుడు తన మంచి ధన నిధిలోనుండి సద్విషయములను తెచ్చును, దుర్జనుడు తన చెడ్డ ధననిధిలో నుండి దుర్విషయములను తెచ్చును. నేను మీతో చెప్పునది యేమనగా మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్పవలసి యుండును. నీ మాటలనుబట్టి నీవు నీతిమంతుడవని తీర్పునొందుదువు, నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పు నొందుదువు.”** నీ మాటలు దేనిని ఉత్పత్తి చేస్తున్నాయో యేసు వివరిస్తున్నాడు.

ప్రభువా ! ఈ చెట్టును చేసింది నీవే కదా అని అడిగాను. కాని మనము ఆయన మాటకు లోబడి ఆయన చెప్పింది చేసేవారిగా ఉండాలి. నీవు కూడా ఒక చెట్టువే. పై వచనములు ఈ విధముగా చెప్పుచున్నవి. **“ చెట్టు మంచిదని యెంచి దాని పండును మంచిదే అని యెంచుడి, చెట్టు చెడ్డదని యెంచి దాని పండును చెడ్డదే అని యెంచుడి. చెట్టు దాని పండు వలన తెలియును.”** ( మన క్రియలను బట్టి కాక జీవ వృక్ష ఫలములను ఫలించే వారముగా ఉండాలనే విషయమును అర్థం చేసుకోవాలని దేవుడు కోరుచున్నాడు).

ఏ విధమైన ఫలాన్ని నీవు ఫలిస్తున్నావు? సమాధానమునకు వారసులుగా ఉండుటకు దేవుడు మిమ్ములను పిలిచియున్నాడు. ఆ సమాధానము నీలో ఉన్నదా? మానవ జాతి యెడల దయ కలిగి యుండుటకు దేవుడు నిన్ను పిలిచియున్నాడు. సమాధాన పరచువారు దయ కలిగియుంటారు. మత్తయి 5:9 లో యేసు ఈ విధము

గా చెప్పుచున్నాడు. **" సమాధాన పరచువారు ధన్యులు వారు దేవుని కుమారులనబడుదురు."** దేవుని సాధు గుణమును నీవు కలిగి యున్నావా? దేవుని ప్రేమను నీవు కలిగి యున్నావా? ఆయన చెప్పినట్లుగా ఫలములను కలిగి యుంటున్నామా?

మన స్నేహితుల విషయమై చాలా చక్కగా ప్రవర్తిస్తుంటాము. కాని మనకు సమీపముగా ఉన్నవారి విషయమై ఎలా ప్రవర్తిస్తున్నాము? మత్తయి 12:34 లో యేసు క్రీస్తు పరిసయ్యులను గూర్చి మాట్లాడుచూ ఈ విధముగా చెప్పియున్నాడు. " **సర్ప సంతానమా, మీరు చెడ్డ వారై యుండి ఏలాగు మంచి మాటలు పలుక గలరు? హృదయమందు నిండి యుండు దానిని బట్టి నోరు మాటలాడును గదా!**

లూకా సవార్త 6:40-45 వరకు దేవుడు ఈ విధంగా చెప్పుచున్నాడు. నీ హృదయము దేనితో అయితే నిండి యుంటుందో అదే బయటకు వస్తుంది. యేసు ఇలా చెప్పు చున్నాడు. **" శిష్యుడు తన బోధకుని కంటె అధికుడు కాడు, సిద్ధుడైన ప్రతివాడును తన బోధకుని వలె ఉండును. నీవు నీ కంటిలో ఉన్న దూలమును ఎంచక నీ సహోదరుని కంటిలో ఉన్న నలుసును చూడనేల? నీ కంటిలో ఉన్న దూలమును చూడక నీ సహోదరునితో సహోదరుడా, నీ కంటిలో ఉన్న నలుసును తీసి వేయునిమ్మని నీ వేలాగు చెప్ప గలవు? వేషదారీ, మొదట నీ కంటిలో ఉన్న దూలమును తీసి వేయుము అప్పుడు నీ సహోదరుని కంటిలో ఉన్న నలుసును తీసి వేయుటకు నీకు తేటగా కనబడును. ఏ మంచి చెట్టునను పనికి మాలిన ఫలములు ఫలింపవు, పనికి మాలిన చెట్టున మంచి ఫలములు ఫలింపవు. ప్రతి చెట్టు తన ఫలముల వలన తెలియబడును. ముండ్ల పొదలలో అంజూరపు పండ్లు ఏరుకొనరు, కోరింద పొదలో ద్రాక్షాపండ్లు కోయరు. సజ్జనులు తన హృదయమను మంచి ధన నిధిలో నుండి సద్విషయములను బయటికి తెచ్చును, దుర్జనుడు చెడ్డ ధన నిధిలోనుండి దుర్విషయములను బయటికి తెచ్చును. హృదయము నిండి యుండు దానిని బట్టి యొకని నోరు మాటలాడును."**

మత్తయి సవార్త 12 వ అధ్యాయము 36 వ వచనమునకు తిరిగి వెళ్ళినట్లయితే యేసు ఈ విధముగా చెప్పుచున్నాడు. **" నేను మీతో చెప్పునది ఏమనగా మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్పవలసి యుండును."** ఇది నిజం గా చాలా కష్టమైన విషయం అని దేవునితో చెప్పాను. ఈ వచనములో వ్యర్థమైన మాటకు అర్థము ఏమనగా ఎందుకూ పనిచెయ్యనిది, జీవము లేనిది, సారము లేనిది.

37 వ వచనములో యేసు ఈ విధముగా చెప్పుచున్నాడు. **" నీ మాటలను బట్టి నీతిమంతుడవని తీర్పు పొందుదువు. నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పు నొందుదువు."** మనం మాట్లాడే ప్రతి మాట జాగ్రత్తగా మాట్లాడాలని దేవుడు కోరు కొంటున్నాడు. కీర్తనలు 50:23 లో ఆయన ఈ విధముగా తెలియ చేస్తున్నాడు. **" స్తుతి యాగము అర్పించు వాడు నన్ను మహిమ పరచు చున్నాడు. నేను వానికి దేవుని రక్షణ కనుపరచునట్లు వాడు మార్గము సిద్ధ పరచుకొనెను."**

రోమా పత్రిక 10:10 వ వచనము ఈ విధముగా చెప్పు చున్నది. " **ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనును."** మనము మన సమస్యలను గురించి ఎక్కువగా మాట్లాడుచున్నప్పుడు అవి ఇంకా పెద్దవై మన పరిస్థితులు ఇంకా చెడ్డగా మార్చబడతాయి అని నేను తెలుసుకున్నాను. మనము చాలా సమస్యలను కష్టమైన పరిస్థితులను కలిగి యున్నప్పుడు ఓర్పు కలిగి వాటిని

అధిగమించ వలసివుంది. అయితే స్తుతి ఘనతలకు అర్హుడైనటు వంటి దేవుని యెడల శ్రద్ధ నిలిపి ఆయనను స్తుతించి మహిమపరచినపుడు మన సమస్యలు సమస్యలుగానే కనపడవు. సమస్యలను గురించి మాట్లాడుట కాకుండా ఆయున వాక్యంలో ఇవ్వబడినటువంటి సమస్యా పరిష్కారము మీద దృష్టినిలిపి ఆయన వాక్యమును గురించి మాట్లాడాలని దేవుడు కోరు చున్నాడు.

మనము అందరము మన సమస్యలు, పరిస్థితులు మీద దృష్టి నిలిపి వాటి గురించే ఆలోచించుట , వాటి గురించే మాట్లాడుట చేస్తాము. ఈ విధంగా చేయుట వలన జరిగే సత్యము ఏమనగా సమస్యలను గురించి దేవుడు చెప్పే సత్యమును మనము నమ్మలేక పోవు చున్నాము, దానిలో నడువ లేక పోవుచున్నాము. దేవుని వాక్యమునకు లోబడి ఆయనిచ్చే శాంతి సమాధానములను స్వతంత్రించుకొనుటకు బదులుగా సమస్యలలో చిక్కుబడి పోవు చున్నాము.

నీ నోటనుండి వచ్చే మాట విషయుములో నీవు జాగ్రత్త వహించాలి. ఎందు కనగా నీమాటలు, నీవు ఎవరితో, దేనితో ఐఖ్యమై యున్నావో, దేవునికి సంబంధించినవా లేదా అనే విషయాన్ని తెలియు చేస్తాయి. 2 కొరింథీ 10:5 లో ఈ విధముగా ఉంది. **"మేము వితర్కములను, దేవుని గూర్చిన జ్ఞానమును అడ్డగించు ప్రతి ఆటంకమును వడద్రోసి, ప్రతి ఆలోచనను క్రీస్తుకు లోబడునట్లు చెరపట్టి"**

దేవుడు ఏమి చెప్పుచున్నాడో అది మనము నిజముగా నమ్మినట్లయితే, మన ఆలోచనలు మన మాటలు మారిపోతాయి. యేసు ఈ విధముగా చెప్పి యున్నాడు, **"మీరు సత్యమును గ్రహించెదరు. అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులనుగా చేయును" (యోహాను 8:32).** మన సమస్యలు, మన పరిస్థితులు గురించి మాట్లాడు చున్నంత కాలము అవి మారవు. దేవుడు ఆయన వాక్యములో చెప్పియున్న సత్యాన్ని నమ్మి, పరిష్కారమును గూర్చి మాట్లాడుట మనం ప్రారంభించాలి. మనము అనుకూల విశ్వాసము కలిగియుండాలి. దేవుడు మన సమస్యలను గురించి ఏమి చెప్పు చున్నాడో దానిని నమ్మాలి. దేవుని మాటను నమ్ముటయా లేక నమ్మకపోవుటయా? ఇది చాలా సలభమైనది!

నీ సమస్యలను గురించి నీవు ఎక్కువగా మాట్లాడటం ద్వారా వాటికి నీవు ఇంకా బలాన్ని చేకూర్చి దానిని ఇంకా ధృఢంగా చేస్తున్నావు. సమస్యలు లేని వ్యక్తి అంటూ ఎవ్వరూ లేరు. ప్రతీ ఒక్కరికి ఏదో ఒక సమస్య ఉంది. అయితే మనకు దేవుని సహాయము అవసరమై యున్నది. దేవుడు ఆయన వాక్యములో ఏమి చెప్పు చున్నాడో దానిని నమ్మి దాని ప్రకారము మనము సంభాషించి నప్పుడు ఆ సమస్య పరిష్కరించ బడుతుంది. క్రమంగా దేవుని సమయంలో అది జరుగుతుంది.

యెహెజ్కేలు 12:25-28 లో దేవుడు ఈ విధముగా సెలవిచ్చు చున్నాడు. **"యెహోవా నైన నేను మాట యిచ్చు చున్నాను, నేనిచ్చు మాట ఇకను ఆలస్యము లేక జరుగును.**( మరొక మాటలో చెప్పవలెనంటే ఈ సమయమే, ఇప్పుడే నేను మాట్లాడుచున్నాను. నా మాటలను మీరు సులభముగా తీసుకొన వద్దు. నేను చెప్పినది నెరవేరుటకు బహు దినములు జరుగ వలసి ఉన్నది అని అనుకొనవద్దు. మీ దినములలోనే నేను చెప్పిన ప్రతి దానిని నెరవేర్చెదను) **తిరుగుబాటు చేయువారలారా, మీ దినములలో నేను మాట యిచ్చి దాని నెర వేర్చెదను, ఇదే ప్రభువగు యెహోవా వాక్కు. మరల యెహోవా వాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను. నరపుత్రుడా వీనికి కనబడిన దర్శనము నెరవేరుటకు బహు దినములు జరుగ వలెననియు బహు కాలము జరిగిన తరువాత కలుగు దానిని వీడు ప్రవచించు చున్నాడనియు ఇశ్రాయేలీయులు చెప్పు కొనుచున్నారు గదా!**

(మరొక మాటలో చెప్పవలెనంటే వారు దేవుని మాటను నమ్మి వారి జీవితాలకు అన్వయించు కొనకుండా అది ఇతరుల కొరకును, బహు దినములు గడిచిన తరువాత జరుగు తుంది కాబట్టి మనము ఏదైన చేయ గలము అనే వారి హృదయమును దేవుడు ఎరిగి యున్నాడు) **కాబట్టి నీవు వారితో ఇట్లనుము. ఇకను ఆలస్యము లేక నేను చెప్పిన మాటలన్నియు జరుగును, నేను చెప్పిన మాట తప్పకుండ జరుగును, ఇదే యెహోవా వాక్కు.**

ఆయన వాక్యమును నీవు మాట్లాడుట మొదలు పెట్టినప్పుడు, సాధారణంగా నీ చుట్టూ అపనమ్మకము, ఆయన చెప్పిన దానికి పూర్తిగా వ్యతిరేకముగాను పరిస్థితులు ఉంటాయి. నిజానికి **చాలా సార్లు మన పరిస్థితులు మంచిగా మారడానికి ముందు మిక్కిలి చెడ్డవిగా తయారవు తాయి.** పరిస్థితులు ఎలా ఉన్నప్పటికీ పరవాలేదు. దేవుడు నీతో ఏమి చెప్పియున్నాడో ఆ వాక్యాన్ని నీవు గట్టిగా పట్టుకొన వలసి ఉంది. దేవుడు నీవున్న పరిస్థితిలో నిన్ను విడిచి పెట్టేవాడు కాదు. అలాంటి సమయంలో ఆయన నిన్ను ఎన్నడూ విడువడు. ఆయన ఎల్లప్పుడు నీతో ఉంటాడు, నీలో ఉన్నాడు, నిజానికి ఆయన నీ జీవితంలో వచ్చిన కష్టమైన పరిస్థితుల కంటె పైగానే నిన్ను ఉంచుతాడు. ఎందుకనగా నీవు ఆయన యందు విశ్వాసముంచి యున్నావు కాబట్టి ఆయన నీ యెడల శ్రద్ధ కలిగి నీ విశ్వాసమును బలపరచి ఆయన వాక్యముద్వారా చేసిన వాగ్ధానములను నెర వేర్చే వాడుగా ఉన్నాడు.

నీ జీవితంలో సంభవించిన పరిస్థితులను గూర్చి ప్రజలు నిన్ను ప్రశ్నించినప్పుడు పంచేంద్రియాలను అనుసరించి ప్రతికూల వివరణలు ఇవ్వటానికి ప్రేరేపించబడతావు. అయితే వాటిలో జీవము ఉండదు. దేవుడు నీతో మాట్లాడిన ఆయన వాక్యమును బట్టి నీకు ఎదురైన పరిస్థితులను గురించి అనుకూల వచనములను మాట్లాడుట నేర్చుకోవాలి. ఇంద్రియ సంబంధమైన మనసుతో పరిస్థితులను చూచుటకు ఆయన మనలను పిలువలేదు. క్రీస్తు మనసుతో విశ్వాసములో నడచుటకు దేవుడు మనలను పిలిచియున్నాడు. “ **ఏలయనగా శరీరానుసారమైన మనసు దేవునికి విరోధమై యున్నది, అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు, ఏమాత్రమును లోబడనేరదు”(రోమా పత్రిక 8:7)**

మీకు ఇంతకుముందు ఈ విషయమును గురించి చెప్పియున్నాను. కొన్ని సంవత్సరాల క్రితం ఒక వృద్ధురాలు తన ముఖము నిండా కేన్సర్ తో నిండి ఉంది. ఒక రోజు దేవుడు ఆమెతో నేను నిన్ను స్వస్థపరచి యున్నాను అని చెప్పెను. దేవుడు ఆ విధంగా మాట్లాడిన తరువాత ప్రతీ ఆదివారము మందిరంలో పాష్టరుగారు ఎవరైనా సాక్ష్యము చెప్పేవారున్నారా అని అడిగినప్పుడు ఆమె నిలువబడి “ దేవుడు నన్ను స్వస్థపరచియున్నాడు” అని సంఘంలో సాక్ష్యము చెప్పేది. ఇలా జరుగుచుండగా చాలామంది విశ్వాసులు పాష్టరుగారి దగ్గరకు వెళ్ళి ఆమె స్వస్థపరచబడలేదు, అయినా ఆమె ప్రతీ ఆదివారం ఈ విధంగా చెప్పడం వలన మేము అలసిపోయి నీరసించిపోతున్నాము, ఎందుకనగా ఆమె ముఖము మీద కేన్సర్ పుండ్లను మేము చూస్తున్నాము. ఆమె ముఖము యొక్క యధార్ధ స్థితిని ఆమె చూడవలసిన అవసరత ఉందని, ఆమె కొన్ని రోజులలో చనిపోవడం ఖాయము అనే విషయమును ఆమె అంగీకరించాలని పాష్టరుగారితో విన్న వించుకున్నారు. అందువలన సంఘంలోని ప్రజలందరి పక్షముగా పాష్టరుగారు ఆమెతో ఇంకెప్పుడూ నీవు మందిరములో నిలువబడి నీవు స్వస్థత పొందావు అనే విషయమును చెప్పకూడదు, ఎందుకనగా నీవు స్వస్థత పొందడం నిజముకాదు, నీ ముఖము మీద కేన్సర్ అలానే ఉంది. కాబట్టి నీవు చెప్పేది తప్పు మాత్రమే కాకుండా అనేకమందిని బాధకు గురి చేస్తున్నావు అని చెప్పెను.

ఆ రోజు ఆమె ఇంటికి వెళ్ళి అద్దములో తన ముఖమును చూచినప్పుడు తన ముఖములో ఎక్కడ చూచినా కేన్సర్ పుండ్లతో అంద వికారముగా ఉండడంతో ఆమె ప్రభువు దగ్గర ఏడుస్తూ అడిగింది, ప్రభువా నీవు నన్ను స్వస్థపరిచావు అని నేనెరుగుదును. నీవు నాతో చెప్పినది సత్యమని, నీవు నాతో చెప్పినది నెరవేర్చుటకు నీవు నమ్మదగినవాడవని నేను నమ్ముచున్నాను. యేసు సిలువలో నా కొరకు ఏమి చేసియున్నాడో దాని కారణంగా నేను స్వస్థపరచబడి యున్నాను అని నాకు తెలుసు. నీవు నాకిచ్చిన స్వస్థతను గురించి రుజువు నేను చూడాలని ఆశించడం లేదు, కాని ప్రభువా వారి కొరకు, వారు నీ మాట సత్యమని నమ్మునట్లుగా నా జీవితంలో నీవు ఇచ్చిన స్వస్థతను వారు చూచునట్లుగా చెయ్యి అని ప్రార్థించిన వెంటనే దేవుడు ఆమెలో ఉన్న కేన్సర్‌ను గురించి ఆయన స్వస్థతను తేట పరచియున్నాడు. ఆమె కళ్ళెదురుగానే ఆమె శరీరము మార్పు చెంది అంద వికారమైన ముఖమునకు బదులుగా చంటి బిడ్డ శరీరము వలె మృధువుగా మెత్తగా మారిపోయింది.

ఇదికరకటి వలెనే, తరువాత ఆదివారం ఆమె మందిరమునకు వెళ్ళింది. ఎప్పటిలాగే పాస్టరుగారు మీలో ఎవరైనా సాక్ష్యాన్ని చెప్తారా అని అడిగినప్పుడు మరొక సారి ఆమె సంఘము యెదుట నిలువబడింది. "దేవుడు నన్ను స్వస్థపరచి యున్నాడు" అని మరొక సారి సాక్ష్యమిచ్చింది. సంఘంలోని ప్రజలందరు దేవుడు ఆమెను ఎలా స్వస్థపరచి మార్చి యున్నాడో చూశారు. వారు చూస్తున్నది ఆ వృద్ధ స్త్రీయేనా అని అతి కష్టంగా నమ్మగలిగారు. సంఘము అంతా ( పాస్టరుగారితో సహా) ఆమె యెడల వారి ప్రవర్తనను, వారి అవిశ్వాసమును బట్టి పశ్చాత్తాప పడ్డారు. ఆయన చేసిన దానిని బట్టి దేవుని ఆరాధించడం మొదలుపెట్టారు.

చూడండి, ఆస్త్రీకి విశ్వాసముంది. ఆమె స్వస్థతను చూడవలసిన అవసరం ఆమెకు లేదు. యేసు పొందిన దెబ్బల ద్వారా ఆమె స్వస్థత పొందినది అని నమ్మింది. నీ జీవితంలో నా జీవితంలో ఆయన చేసిన దానిని బట్టి ఆయనను ఘనపరచాలి. నేను కూడా అలాంటి పరిస్థితుల ద్వారా వెళ్ళి యున్నాను. ఆయన పునరుత్థాన శక్తి ,మీ ప్రార్థనలు నాకు లేకపోయినట్లయితే నేను ఇక్కడ ఉండేదానను కాదు అని నాకు తెలుసు. నేను ఇక్కడ ఉండుటకు కారణము దేవుడే. **"దేవుని ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువ బడిన వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్న వని యెరుగుదుము"(రోమా 8:28).**

ఇతరులు అనుభవిస్తున్న బాధను గురించి అర్థం చేసుకోవడానికి దేవుడే సహాయం చెయ్యాలి. వారు అనుభవిస్తున్న బాధలు మనకు వచ్చినప్పుడు మాత్రమే వారి బాధలను మనము అర్థం చేసుకోగలము.

గతంలో నీకు అటువంటి అవగాహన లేనందు వల్ల ప్రజలను నీవు బాధ పరచి యుండవచ్చును. కాని ఇప్పుడు నీవు అలాంటి పరిస్థితుల గుండా వెళ్ళావు కాబట్టి వారి యెడల అధికమైన ప్రేమను అధికమైన ఓర్పును కలిగి యుండాలని ఆశిస్తావు.

**ఇప్పుడు నీవు ఎలాంటి పరిస్థితుల గుండా వెళ్ళు చున్నప్పటికి, నీ నిరీక్షణ ఆయనే! అనే విషయాన్ని గుర్తుంచుకో. నీకు సమస్తము ఆయనే! నీకు మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుతాయి అని నీవు తెలుసు కొనగలవు.**

లోకానుసారమైన వ్యక్తుల విషయాలు చాలా భయంకరముగా ఉంటాయి. వారి దృష్టిలో నీవు బుద్ధి హీనుడవుగా కనబడతావు. నీవు నడుస్తున్న ఈ మార్గంలో అనేకమైన బాధలు వస్తున్నాయి కాదా ఎందుకు ఆ దేవుడిని పూజించడం అని అడుగుతారు. 2 తిమోతి 2:12 ఈ విధముగా చెప్తుంది, **సహించిన వారమైతే ఆయనతో కూడా ఏలుదుము, ఆయనను ఎరుగ మంటే మనలను ఆయన ఎరుగననును".** మనము అనుభవి

స్తున్న ప్రతి పరిస్థితి కూడా మనకు పాఠాన్ని నేర్పిస్తుంది. దేవుని వాక్యము సత్యమైనది. కాని కొన్నిసార్లు మనము ఆ విషయమును మరచిపోతూ ఉంటాము. మన మాటలు సరిదిద్దేవిగా, మేలు చేకూర్చేవిగా, శ్రేష్ఠమైనవిగా, తృప్తి చెందించేవిగా, మంచి చేసేవిగా, సంతోషింప చేసేవిగా, ఉపకారము చేసేవిగా, ఆనందాన్ని కలిగించేవిగా, కరుణను చూపేవిగా ఉండాలనే అవగాహనలోనికి మనము రావాలని దేవుడు కోరుచున్నాడు.

కీర్తనలు 50:23 లో "**స్తుతియాగము అర్పించువాడు నన్ను మహిమ పరచుచున్నాడు. నేను వానికి దేవుని రక్షణ కనుపరచునట్లు వాడు మార్గము సిద్ధపరచు కొనెను.**" మరియు సామెతలు 15:2 లో "**జ్ఞానుల నాలుక మనోహరమైన జ్ఞానాంశములను పలుకును. బుద్ధిహీనుల నోరు మూఢ వాక్యములను కుమ్మరించును.**" దేవుని హృదయాను సారుడైన మనుష్యుడు దావీదు ఈ విషయాన్ని అవగాహన చేసుకున్నాడు. అందుకే కీర్తనలు 19:14 లో ఈ విధంగా ప్రార్థిస్తున్నాడు "**యెహోవా నా ఆశ్రయ దుర్గమా, నా విమోచకుడా, నా నోటి మాటలను, నా హృదయ ధ్యానమును నీదృష్టికి అంగీకారములగును గాక**"

మనము మాట్లాడే మాటలు దేవునికి సంబంధించినవా లేదా ఇంద్రియ మనసు నుండి కలిగినవా అనే అవగాహన లోనికి మనము రావాలని దేవుడు కోరుచున్నాడు.

నీకు అనారోగ్యం రావచ్చు, జ్వరం చాలా ఎక్కువగా రావచ్చు. కాని నీవు ప్రతి ఒక్కరితోను నా పరిస్థితిలో ఏమీ తేడా రాలేదు, నా జ్వరం అలానే ఉంది అని నీవు చెప్తే దానిలో జీవము లేదు. కాని దేవుడు ఎల్లప్పుడు నీతో ఉంటాడు. ఆయన దగ్గరకు వెళ్ళు. ఆయన నీ కొరకు ఎల్లప్పుడూ కనిపెట్టేవాడుగా ఉన్నాడు. ఆయన సమయంలో ఆయన నీ యెడల శ్రద్ధ తీసుకునే వాడుగా ఉన్నాడు.

ఒక రోజు రాత్రి నాకు చాలా భయంకరమైన పన్ను నొప్పి వచ్చింది. ఒక వారమంతా దానితో బాధ పడ్డాను. పళ్ళ డాక్టరుని కలవడానికి నాకు అవకాశము లేదు. నేను భరించ లేనంతగా నొప్పి వచ్చింది. ఈ బాధను తీసివేయి ప్రభువా అని దేవుని వేడుకొన్నాను. ఆయన కార్యము చేశాడు. చివరిగా డాక్టరును కలిసే అవకాశము వచ్చింది. ఆయన నా పన్నువైపు చూచి ఇలాంటి పన్ను నొప్పి నీవు ఎలా భరించావో నేను ఊహించ లేకపోవుచున్నాను అని చెప్పాడు. పన్ను నల్లగా మారిపోయి పనికి రానిదిగా అయిపోయింది. అయితే దేవుడు నా ప్రార్ధన అంగీకరించి పన్ను నొప్పినుండి విడుదల కలుగచేశాడు. నా పన్ను నల్లగాఉండకుండా పూర్తిగా స్వస్థపరచమని కూడా ప్రార్థించి ఆయనిచ్చే స్వస్థత కోసం కనిపెట్టాను. దేవుడు నా నల్లటి పన్నును తెల్లగా చేస్తాడని ప్రార్థనలో పెట్టి ఉంచాను. ఇది చాలా కాలం క్రితం జరిగినది. చాలా సంవత్సరాలు నా నల్లటి పన్నుతోనే ఉన్నాను. ఒక రోజు నా భర్త నాతో నీ నల్లటి పన్ను చూస్తున్నప్పుడు నాకు చాలా నీరసం వస్తుంది అన్నాడు. అదే సమయానికి నేను కొంత డబ్బును ఇనకమ్ టేక్స్‌నుండి తేసుకుని బద్ర పరచుకున్నాను. నా భర్త మాటకు నేను చాలా బాధపడి మరల ప్రభువుకు ప్రార్ధన చేశాను. ప్రభువా నా పన్నును స్వస్థపరచి తెల్లగా చెయ్యి అని ప్రార్థించాను. అయితే ప్రభువు ఈ విధంగా జవాబిచ్చాడు, నీవు బద్రపరచిన డబ్బు ఉంది కదా, దానితో బాగు చెయ్యించుకో అన్నాడు! దేవుడ్ని ఒక పెట్టెలో పెట్టి, మనం ఆలోచించిన విధానములో దేవుని చెయ్యమని అడుగుట పద్దతి కాదు. ఆయన వాక్యాన్ని పట్టుకోవాలి, అంతే కాకుండా మన పని మనం చెయ్యాలి.

ఉదాహరణకు మన హృదయంలో ఏదైనా క్షమించరాని విషయం ఉన్నట్లయితే, దేవుడు మన ప్రార్ధనలకు జవాబు ఇవ్వడు. దేవుని వాక్యము ఈ విధంగా చెప్తుంది. మార్కు 11:23-26 "**ఎవడైనను ఈ కొండను చూచి - నీవు ఎత్తబడి**

**సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనసులో సందేహించక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. అందుచేత ప్రార్థన చేయునప్పుడు మీరు అడుగుచున్న వాటినెల్లను పొంది యున్నామని నమ్ముడి, అప్పుడు అవి మీకు కలుగునని మీతో చెప్పుచున్నాను. మీరు ఒకనిమీద విరోధమేమైనను కలిగి యున్నయెడల మీరు నిలువబడి ప్రార్థన చేయునప్పుడెల్లను వాని క్షమించుడి. అప్పుడు పరలోకమందున్న మీ తండ్రియు మీ పాపములు క్షమించును.''** మరొక మాటలో చెప్పవలెనంటే విశ్వాసముతో నీవు ఆయన కొరకు ఏది ఆశిస్తున్నావో దానిని అనుగ్రహించేటు వంటి అధికారము క్రీస్తు ద్వారా ఆయన నీకు అనుగ్రహించి యున్నాడు. మన హృదయములో ఎవరిమీదనైన విరోధమున్నప్పుడు ప్రార్థన చేసే ముందు వారిని క్షమించాలి. అలా చేయక పోయినట్లయితే దేవుడు మన పాపములు క్షమించడు, అంతే కాకుండా మన ప్రార్థనలకు జవాబునివ్వడు. క్షమాపణ లేని మన హృదయము దేవునికి మనకు మధ్య ఒక గోడ లాంటి అడ్డును కలుగజేస్తుంది. ముందు చెప్పినట్లుగా దేవుని వాక్యములో మనము అనుసరించ వలసిన కొన్ని షరతులు ఉన్నాయి. విశ్వాసము అనేది నీ హృదయంలో, నీ మనసులో దేనిని నమ్మితావో దానిని క్రియారూపములో చూడటానికి ఆశిస్తావు. యాకోబు 2:26 ఈ విధముగా చెప్తుంది **''ప్రాణము లేని శరీరము ఏలాగు మృతమో ఆలాగే క్రియలు లేని విశ్వాసము మృతము''**

కొన్ని సార్లు దేవుడు ఒక వ్యక్తి చాలా కాలం బాధ అనుభవించడానికి అనుమతిస్తాడు. ఆయన అనుమతించాడు అంటే ఆయన ఒక ఉద్దేశ్యాన్ని కలిగి యున్నాడు. ఎందుకనగా దేవుడు అనుమతి లేకుండా ఏదీ మనకు సంభవింపదు. కొన్నిసార్లు ఆ వ్యక్తిని దీనత్వములోనికి తీసుకు రావడానికి ఆయన అనుమతిస్తాడు. దేవుడు న్యాయవంతుడు, ఆయనకు సమస్తమును తెలుసు అనే విషయము మనము మరచిపోయి ఇతరులను వారి పరిస్థితులను బట్టి తీర్పు తీరుస్తు ఉంటాము. **''ఎందుకనగా దేవుని వాక్యము సజీవమై బలము గలదై రెండంచులుగల యెటువంటి ఖడ్గము కంటెను వాడిగా ఉండి, ప్రాణాత్మలను కీళ్ళను మూలుగను విభజించునంత మట్టుకు దూరుచు, హృదయము యొక్క తలంపులను ఆలోచనలను శోధించు చున్నది. మరియు ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు. మనమెవనికి లెక్క యొప్పచెప్పవలసి యున్నదో ఆ దేవుని కన్నులకు సమస్తమును మరుగు లేక తేటగా ఉన్నది.''** ( హెబ్రీ 4:12-13) మత్తయి సువార్త 7:1-3 వచనాల్లో యేసు కూడా ఇలా చెప్పుచున్నాడు. **''మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు. మీరు తీర్చు తీర్పు చొప్పుననే మిమ్మును గూర్చియు తీర్పు తీర్చబడును. మీరు కొలచు కొలత చొప్పుననే మీకును కొలువబడును. నీ కంటిలో నున్న దూలమునెంచక నీ సహోదరుని కంటిలో నున్న నలుసును చూచుటయేల?''**

ఇతరుల స్వస్థత కొరకు త్వరపడి ప్రార్థన చేయకూడదని కూడా నేను నేర్చుకున్నాను. ఎలా ప్రార్థన చెయ్యాలో మనము దేవుని ఆత్మ చేత బోధించ బడవలసి ఉంది. కొంతమంది జీవితాలలో దేవుడు నెమ్మదిగా కార్యాలు చేయటం నేను చూచాను. ఎందుకు? ఎందుకంటే వారికి త్వరగా దేవుడు స్వస్థత ఇచ్చినట్లయితే వారు మరల వెనుకటి పరిస్థితికి వెళ్ళిపోతారు కాబట్టి దేవుడు వారి మనసు మారే వరకు ఓర్పుతో నెమ్మదిగా కార్యాలు చేసేవాడుగా ఉన్నాడు. సంవత్సరాల తరబడి ఇలా జరుగుతూ ఉండడం నేను చూచితిని.

సామెతలు 15:1 ఈ విధంగా

చెప్తుంది. **"మృధువైన మాట క్రోధమును చల్లార్చును, నొప్పించుమాట క్రోధమును రేపును."** నీ నాలుకను నీవు స్వాధీన పరచుకోలేక పోయిన యెడల ఇతరులతో సమాధానంగా ఉండటం చాలా కష్టం. సామెతలు 2 నుండి 4 వచనములు వరకు ఈ విధంగా వ్రాయబడింది. **" జ్ఞానుల నాలుక మనోహరమైన జ్ఞానాంశములు పలుకును బుద్ధిహీనుల నోరు మూఢ వాక్యములు కుమ్మరించును. యెహోవా కన్నులు ప్రతి స్థలము మీద నుండును. చెడ్డవారిని మంచివారిని అవి చూచు చుండును."** మరొక మాటలో చెప్పాలంటే నీ నోటినుండి వచ్చే మంచిని చెడును కూడా ఆయన చూస్తున్నాడు. **" సాత్వికమైన నాలుక జీవవృక్షము దానిలో కుటిలత యుండిన యెడల ఆత్మకు భంగము కలుగును."**

కుటిలత యొక్క అర్ధము ఏమిటి? దీని అర్ధము ఏది సరియైనదో, ఏది మంచిదో దానినుండి బయటకు నడిపించేదే కుటిలత ( దేవుని వాక్యము ఎల్లప్పుడు సరియైనది, మంచిది). నీ నోటనుండి వచ్చే మాటలు పూర్తిగా సరియైన దానినుండి మరల్చబడి మంచినుండి చెడుకు నడిపించబడి ఆత్మకు భంగము కలిగిస్తాయి. ఈ ఆత్మ భంగమే మరణాన్ని తీసుకొస్తుంది. జీవమును తీసుకు రానేరదు. దేవుడు నీ నోటనుండి వచ్చే ప్రతి మంచి చెడు మాటలను చూస్తున్నాడు ఎందుకు? ఎందుకనగా జీవ మరణములు నాలుక వశములో ఉన్నవి!

దావీదు ఈ విషయాన్ని అర్ధం చేసుకున్నాడు. అందుకే అతను కీర్తనలు 19:14 లో దేవునికి ఈ విధముగా మొఱ్ఱపెట్టుకుంటున్నాడు. **" యెహోవా నా ఆశ్రయ దుర్గమా, నా విమోచకుడా, నా నోటి మాటలను నా హృదయ ధ్యానమును నీ దృష్టికి అంగీకారములగును గాక."** దావీదు అంటున్నాడు, దేవా! నీకు అంగీకారము లేని మాటలు నా నోటనుండి రానీయ వద్దు. కాని నీ యెదుట పవిత్రమైనవి, న్యాయమైనవి, సరియైనవియైన మాటలు మాత్రమే నా నోట రావివ్వు! నా మాటలు యధార్ధమైనవిగా నీ వాక్యము నుండి వచ్చేవిగా ఉండనిమ్ము. పంచేంద్రియ జ్ఞానమునుండి, లోక సంబంధమైన మనసు నుండి వచ్చేవిగా ఉండనీయవద్దు. నేను ధ్యానం చేసే అన్ని విషయాలు కూడా నీకు అంగీకారంగా ఉండునట్లుగా చెయ్యి. నా మాటలు జీవపు మాటలుగా ఉండనియ్యి. ఎందుకనగా నీవు వాటిని అంగీకరిస్తావు!

" ఓ దేవా, నా నోటి మాటలను, నా హృదయ ధ్యానమును నీకు అంగీకారములగునుగాక అని కొన్ని సార్లు మనం ఈ వచనమును పాటగా కూడా పాడుకుంటూ ఉంటాము."

దేవుని వాక్యమును నిజంగా గట్టిగా పట్టుకున్నప్పుడు పరిస్థితులు ఎలా ఉంటాయో దానిని ఊహించుకున్నప్పుడెల్ల నాలో గొప్ప ఉత్సాహము కలుగుతూ ఉంటుంది. ఔను, మనము దీపస్థంభము లాంటి వారము. ఈ లోకానికి క్రీస్తు వెలుగును ప్రకాశింప చేసే కొండమీది పట్టణము లాంటివారము! మనము ఆత్మను పొందుకున్నప్పుడెల్ల క్రీస్తు మనసు మనలోనికి వచ్చి మన ద్వారా పని జరిగించుటకు అనుమతిస్తున్నాము. దేవుని ఆత్మను పొందుకున్నప్పుడెల్ల ఆయన సృజనాత్మక ఆలోచనలతో మానవ జాతిని తాకగలుగునట్లు ఆయనను అనుమతిస్తున్నాము. మన సంభాషణలో కూడా ఆయనను అనుమతించి నట్లయితే మనము మాట్లాడే ప్రతి మాట మన చుట్టూ ఉన్న వారికి జీవమును ప్రసాదిస్తుంది. ఎందుకనగా అవి (మన మాటలు) దేవుని ఆత్మ చేత క్రమ పరచబడి ప్రవహిస్తున్నాయి. మన మాటలు ఆయన చేత క్రమ పరచబడతాయి, ఎందుకనగా మన సంభాషణ, మన నాలుక ఆయన ఆధీనములో ఉంచుటకు మనము అనుమతిస్తున్నాము కాబట్టి!

దేవునిలో ఇలాంటి స్థానానికి రావడం అంత సులభమైన విషయం కాదు. ఇది సులభమైనది అని యేసు ఎప్పుడూ చెప్పలేదు. ఈ వ్యతిరేక ప్రపంచంలో వేరుగా ఉండుట సులభము కాదు. కొన్నిసార్లు ఏమీ చెప్పకుండా నోరు మూసుకుని ఉండడం కూడా సులభము కాదు. మనము మాట్లాడటానికి సమయాలు ఉంటాయి. మత్తయి సువార్త 12:34-37 లో యేసుక్రీస్తు పరిసయ్యులను ' సర్ప సంతానమా ' అని పిలుస్తున్నాడు. **" సర్ప సంతానమా, మీరు చెడ్డవారైయుండి ఏలాగు మంచి మాటలు పలుకగలరు? హృదయమందు నిండియుండు దానిని బట్టి నోరు మాటలాడును గాదా, సజ్జనుడు తన మంచి ధన నిధిలో నుండి సద్విషయములను తెచ్చును. దుర్జనుడు తన చెడ్డ ధన నిధిలోనుండి దుర్విషయములను తెచ్చును. నేను మీతో చెప్పునది ఏమనగా మనుష్యులు పలుకు వ్యర్థమైన ప్రతి మాటను గూర్చియు విమర్శ దినమున లెక్క చెప్పవలసి యుండును. నీ మాటలను బట్టి నీతిమంతుడవని తీర్పు నొందుదువు. నీ మాటలను బట్టియే అపరాధివని తీర్పు నొదుదువు.''**

శరీరములో నాలుక చాలా చిన్న అవయవము కాని యకోబు 3:8 లో ఈ విధముగా ఉంది. " యే నరుడును నాలుకను సాధు చేయ నేరడు''..... అయినప్పటికి ఒక శక్తివంతమైన పెద్ద గుర్రమును పోల్చిననట్లయితే దాని నోటిలో చిన్న కళ్ళెమును ఉంచడం ద్వారా ఆ గుర్రాన్ని కుడికి ఎడమకు త్రిప్పగలము. నిజానికి గుర్రము నోటిలో కళ్ళెమును ఉంచటం ద్వారా నీవు దానిని పూర్తిగా స్వాధీన పరచుకోగలవు. ఈ ఉదాహరణ ద్వారా దేవుడు ఏమి చెప్పు చున్నాడో నీవు వింటున్నావా? గుర్రము చాలా శక్తి వంతమైనది అయినప్పటికీ దానిలో ఉంచే చిన్న కళ్ళెము దానిని ఇతరుల ఆధీనములోనికి తీసుకు వెళుతుంది.

యాకోబు 3:4 లో ఈ విధముగా ఉంది. **" ఓడలను కూడా చూడుడి, అవి ఎంతో గొప్పవై పెనుగాలికి కొట్టుకొని పోబడినను, ఓడ నడుపు వాని ఉద్దేశము చొప్పున మిక్కిలి చిన్నదగు చుక్కాని చేత త్రిప్పబడును''** ఇది నిజంగా నా హృదయాన్ని తాకింది. '' ఓడ నడుపువాని ఉద్దేశ్యము చొప్పున నడిపించ బడును.'' ఇక్కడ నిజంగా ఓడ నడుపుచున్న వ్యక్తి ఎవరు? సేనాధిపతి. ఓడ నడుపువాడు ఓడ యొక్క సేనాధిపతికి పూర్తిగా లోబడి ఉండాలి. వారు నేర్చుకున్న ప్రకారము సేనాధిపతి ఆజ్ఞ ఇస్తాడు. ఓడ గమ్యానికి చేరాలి అంటే సేనాధిపతి ఇచ్చిన ఆజ్ఞ మేరకు నావికుడు ఓడను నడుపవలసి ఉంది.

కీర్తనలు 50:23 లో ఈ విధముగా ఉంది. **" స్తుతి యాగము అర్పించువాడు నన్ను మహిమపరచు చున్నాడు. నేను వానికి దేవుని రక్షణ కనపరచునట్లు వాడు మార్గము సిద్ధపరచుకొనెను.''** సరిగా మాటలాడుటకు మన నాలుకకు ఆజ్ఞ ఇచ్చి మన మార్గమంతటిలోను అనగా చెప్పడంలోను, ఆలోచించడంలోను, చేయడంలోను ఆయనను కృతజ్ఞతతో స్తుతిస్తూ ఉన్నప్పుడు ఆయన మనకు మార్గము చూపుతాడు. జీవానికి నడిపించేటటువంటి ఇరుకు మార్గాన్ని మనకు చూపుతాడు. ఈ మార్గమును కొద్దిమంది మాత్రమే కనుగొందురు. విశాల మార్గము నాశనమునకు నడుపును. అనేక మంది ఈ మార్గములో నడుస్తారు. మనము వారిలో ఒకరిగా ఉండరాదు.

యాకోబు 3:4 లో ఓడ నడుపువాని ఉద్దేశ్యము చొప్పున ( ఆయన కోరికలు, నిర్ణయాలు, ఇష్టాలు) మిక్కిలి చిన్నదగు చుక్కాని చేత త్రిప్పబడును (మీరు ఏ అనువాదము చదువుచున్నారో దానిమీద ఆధార పడి ఉంది) ఇంగ్లీష్ స్టాండర్డ్ వెర్షన్ ఈ విధముగా ఉంది. **'' నావికుని చిత్త ప్రకారము చుక్కాని చేత వారు నడిపించ బడతారు''.**

మన మార్గమంతటిలో ఆయన

ను స్తుతిస్తూ మన సంభాషణ సరియైనదిగా ఉండటకు మనము జాగ్రత్త తీసుకున్నప్పుడు ఏమి జరుగుతుందో, ఒక వ్యక్తి యొక్క సంభాషణ సరిగా లేక పోయినట్లయితే లేదా దేవుని వాక్యమునకు అనుకూలంగా లేక పోయినట్లయితే ఏమి జరుగుతుందో మనము మాట్లాడుకున్నాము. ఒక వ్యక్తి అదే పనిగా నేను ఇది చేయలేను, నేను ఎప్పటికీ చేయలేను! ఇది అసాధ్యము! నేను ఏమీకాదు, నేను ఎవ్వరినీ కాదు, నేను చాలా బలహీనుడను. నన్ను ఎవ్వరూ ఎప్పుడూ ప్రేమించరు, నా మనసు విరిగి పోయింది. నేను పేద వాడిని, నేను ఎప్పటికీ ఏమీ కలిగి యుండలేను! ఈ విధంగా మాట్లాడుచున్నప్పుడు ఏమి జరుగుతుంది? ఈ విధంగా మాట్లాడుట వలన వారికి వారే నాశనమును, మరణమును తెచ్చుకుంటున్నారు. వారి మాటలు, వారి ఆలోచనల ద్వారా ఖచ్చితంగా వారి జీవితాలకు నాశనాన్ని సృష్టించుకుంటున్నారు. ఆ విధమైన మాటలు వారు పదే పదే మాట్లాడుట ద్వారా మరల మరల నాశనమును పునరుత్పత్తి చేసుకుంటున్నారు. ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక 4:13 లో ఈ విధంగా ఉంది. **"నన్ను బల పరచు వానియందే నేను సమస్తమును చేయగలను."** మనము ఏ విధముగా ఉండుటకు సృజించ బడి యున్నామో దాని కొరకు దేవుని వాక్యమును ఎక్కువగా ధ్యానించ వలసి ఉంది. దేవుని వాక్యము మనలో భాగ మైపోవాలి. దేవుని వాక్యము సత్యమైనది, జీవము గలది. దాని ప్రకారము నీ సంభాషణ సరిగా నుండునట్లు నీవు ఆజ్ఞ ఇవ్వాలి. యోహాను సువార్త 8:31-32 వచనాలలో యేసు ఈ విధంగా చెప్పు చున్నాడు. **"...... మీరు నా వాక్యము నందు నిలచినవారైతే** ( నేను మీకు ఏమి చెయ్యవలెనని ఆజ్ఞాపించితినో వాటిని మీరు చేస్తూ, మీ సంభాషణ సరియైనదిగా నుండునట్లు మీరు చూచు కున్నట్లయితే) **నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు** ( నాతో వ్యక్తిగత సంబంధము, వ్యక్తిగత అనుభవము) **అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులుగా చేయును"**

**దేవుని వాక్యములో మీ సమస్యకు పరిష్కారమును కనుగొనండి. ఎవరైన మీ సమస్యను గురించి అడిగినప్పుడు దేవుడు ఆయన వాక్యము ద్వారా మీ సమస్యకు ఇవ్వబడిన పరిష్కారమును గురించి వారితో మాట్లాడండి. మీ సమస్యకు అన్వయించ దగిన వాక్యాన్ని మాత్రమే మాట్లాడండి, ఎందుకనగా ఆయన వాక్యము సత్యమై యున్నది. ఆ సత్యము మిమ్మును స్వతంత్రులుగా చేయును.** ఇతరులు నీకు పిచ్చి పట్టినట్లుగా భావించవచ్చు. అంతే కాకుండా నీవు నీ నిజ జీవితంలోనికి రావలసి ఉంది అని చెప్తారు. నిజానికి నీవు దేవుని యందు విశ్వాసముంచిన వ్యక్తివి. నీ సమస్యకు పరిష్కారము నీకు కనబడక పోయినప్పటికి నిరీక్షణతో నమ్మిక యుంచుతావు. భూమికి పునాది వేయబడక మునుపే నీ సమస్యకు పరిష్కారము మరియు జవాబును గురించి మాట్లాడి నటువంటి సర్వ శక్తిమంతుడైన దేవుని మాటమీద నీవు నమ్మిక యుంచి యున్నావు. యేసుక్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా ఉన్నవాడు!

కొంతమంది ప్రజలు వారి సమస్యలు గురించి వారి పరిస్థితులు గురించి దేవుని దగ్గర మొఱ్ఱపెట్టుకోరు. కాబట్టి వారు తప్పు అభిప్రాయములు కలిగి ఉంటారు. వారు వారి మనసునుండి లేఖనాలను ( కంఠత వాక్యాలు) సందర్భాను సారంగా తీసుకున్నట్లయితే వారు నిరుత్సాహ పడతారు. ఎందుకనగా పరిష్కారము, లేఖనాలు రెండూ కూడా దేవుని ఆత్మనుండి రావాలి. ఏ పరిస్థితికి ఏ లేఖనము అవసరమో దేవునికి మాత్రమే తెలుసు. అందుచేతనే మనము దేవునితో వ్యక్తిగత సహవాసము కలిగి యుండవలెను. ఎందుకనగా ఆయన నీ కొరకు స్పష్టమైన ఉద్దేశ్యము, ప్రణాళిక కలిగియున్న స్వకీయమైన/

ప్రత్యేకమైన దేవుడు.

నీ కుటుంబంలో ఒక వ్యక్తిని గురించి లేదా దేని విషయంలో నైనా దేవుడు నీకు మాట ఇచ్చియున్నప్పుడు నీవు దానిని నమ్మ వలసి ఉంది . ఎందుకనగా ఆయన అబద్ధమాడే దేవుడు కాదు. కొంతమంది వ్యక్తులను గురించి కొన్ని సంవత్సరాల క్రితం దేవుడు నాతో మాట్లాడియున్నాడు. “ ఎవరైతే నాకు వ్యతిరేకంగా ఉన్నారోవారు నేనే ప్రభువును అని చెప్తారు అని అన్నాడు''. సంవత్సరాలు గడు స్తున్నాయి. మరల ఆయన నాతో ఈ విధముగా చెప్పియున్నాడు, వారి ప్రవర్తన గురించి నీవు అధైర్య పడవద్దు. నేను వారి జీవితాలకు ప్రభువును అని చెప్పే సమయం వస్తుంది. నీవు ఇంకా నీ పంచేంద్రియ జ్ఞానము ద్వారా వారిని చూస్తున్నావు. కాని నేను నీతో మాట్లాడిన మాటను జ్ఞాపకము తెచ్చుకోవాలి అని ఇంకా జరుగని వాటిని గురించి ఆయన నాతో చెప్పియున్నాడు. యెషయా 46:10 ఈ విధముగా చెప్పుచున్నది. **“ నా ఆలోచన నిలుచుననియు నా చిత్తమంతయు నెరవేర్చు కొనెదననియు చెప్పుకొనుచు ఆది నుండి నేనే కలుగబోవు వాటిని తెలియ జేయు చున్నాను. పూర్వకాలము నుండి నేనే ఇక జరుగని వాటిని తెలియ జేయుచున్నాను''** ఆయన నాతో చెప్పిన మాట నెరవేర్పులోనికి రావడానికి సంవత్సరాల కాలం పట్టింది. కాని ఆయన సమయంలో ఆయన చెప్పినది చేసియున్నాడు. ఆయన చెప్పిన మాట మీద మాత్రమే ఆయన దృష్టి నిలిపే వాడుగా ఉన్నాడు. ఆయన సమయములో ఆయన ఇచ్చిన మాటను నెరవేర్చేవాడుగా ఉన్నాడు.

సంవత్సరాలు గడుస్తూ ఉండగా, దేవునిలో దీర్ఘశాంతము యొక్క అర్ధము ఏమిటో తెలుసుకున్నాను. నీవు ఎదురు చూస్తున్న పరిష్కారము త్వరగా జరుగకపోవచ్చు. అయితే అసహ నమును వ్యక్తము చేసి నీ విశ్వాసమును వదులుకోవద్దు. దేవుని మీద కోపం కలిగిన ప్రజలను నేను కలిసాను. వారు ఎందుకు దేవుని మీద కోపగించారు అంటే, వారు ఆశించిన విధానములో దేవుడు వారికి చేయలేదు. అయితే నేనేమి నేర్చుకున్నానంటే దేవుడు ఏది చేసినా సరియైనదే చేస్తాడు! పరిస్థితి ఎలాంటిదైనా పరవాలేదు, దేవుని మార్గాలు, ఆయన సమయాలు ఎప్పుడూ సరియైనవిగానే ఉంటాయి. ఇది అంత సులభమైన విషయము కాదు అని నాకు తెలుసు, అయితే పూర్తిగా సత్యము! ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 4:29 లో ఈ విధంగా ఉంది. **“ వినువారికి మేలు కలుగునట్లు అవసరమును బట్టి క్షేమాభివృద్ధి కరమైన అనుకూల వచనమే పలుకుడి గాని దుర్భాష యేదైనను మీ నోట రానియ్యకుడి''.** ఈ వచనమును నీవు ధ్యానం చేయ వలసిన అవసరం ఎంతైనా ఉంది. **“ విను వారికి ఆశీర్వాద కరంగా, మేలుకరంగా ఉండునట్లు అవసరమును బట్టి, ఆత్మీయ అభివృద్ధికి తోడ్పడే మాటలు మాట్లాడాలి కాని అసహ్యకరమైన, ప్రయోజనము లేని మాటలు మీ నోట రానియ్యకుడి.**

ఇవి చాలా బలమైన మాటలుగా ఉన్నాయి. ఇక్కడ చెప్పబడిన విషయమును గూర్చి మనము ఆలోచించ వలసిన అవసరం ఉంది. నీ నోటనుండి వచ్చే మాటలను గురించి ఆలోచించి నిన్ను నీవు ఈ విధంగా ప్రశ్నించుకో. నా సంభాషణ జీవమును తెస్తుందా? లేక వేరొక వ్యక్తిని కించ పరుస్తుందా? నా మాటలు ఆరోగ్యకరమైన మాటలుగా ఉన్నాయా?, దయ గలిగిన మాటలుగా ఉన్నాయా?

ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 4:30 వ వచనము యాంప్లిఫైడ్ ఈ విధంగా ఉంది. **'' దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి** ( ఆయనకు కోపము , విసుగు, దుః ఖము కలిగించకూడదు) **విమోచన దినమునకు మీరు** (క్రీస్తు ద్వారా పాపమునుండి పాపము యొక్క ఫలితమునుండి చివరి విడుదల) **ముద్రింపబడి యున్నారు** (దేవుని యొక్క ముద్ర, భద్రపరచబడుట) **కోపము రప్పించుట, దుఃఖపరచు**

**ట** ఇదే ఆత్మకు భంగము కలుగజేయుట.

సామెతలు 15:3 వ వచనమును జ్ఞాపకం చేసుకుందాం. **" యెహోవా కన్నులు ప్రతి స్థలము మీద ఉండును. చెడ్డ వారిని మంచి వారిని అవి చూచుచుండును.''** నీ నోట నుండి వచ్చే మంచి మాటలను, చెడ్డ మాటలను) **సాత్వికమైన నాలుక జీవ వృక్షము. దానిలో కుటిలత యుండిన యెడల** (కుటిలత అనగా ఇతరులకు మంచి మాటలు మాట్లాడకుండా దానినుండి పూర్తిగా తొలగిపోవుట) **ఆత్మకు భంగము కలుగును''.**

మనము దానిలో లేము కాని దానిలో కొనసాగినట్లయితే ఆత్మకు భంగము కలిగిస్తాము. 2 వ థెస్సలోనీకయులకు 2: 13-14 ఈ విధముగా చెప్పు చున్నది. **" ప్రభువు వలన ప్రేమింప బడిన సహోదరులారా, ఆత్మ మిమ్మును పరిశుద్ధ పరచుట వలనను, మీరు సత్యమును నమ్ముట వలనను, రక్షణ పొందుటకు దేవుడు ఆదినుండి మిమ్మును ఏర్పరచుకొనెను గనుక మేము మిమ్మును బట్టి యెల్లప్పుడును దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లింప బద్ధులమై యున్నాము. మీరీలాగున రక్షింపబడి మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క మహిమను పొందవలెనని ఆయన మా సువార్త వలన మిమ్మును పిలిచెను''.** దేవుడు ఇచ్చే విడుదల పొందుటకు ఆయన మహిమతో నింప బడాలని దేవుడు నాతో చెప్తూ ఉన్నాడు. విడుదల పొంద వలసిన ముఖ్యమైన భాగాలతో దేవుడు సంబంధము కలిగి తీర్పు దినమునకు మనలను సిద్ధ పరచాలని ఆశిస్తున్నాడు. మత్తయి సువార్త 24: 35-36 లో యేసు ఈ విధంగా సెలవిచ్చియున్నాడు **'' ఆకాశమును భూమియు గతించును గాని, నా మాటలు ఏమాత్రమును గతింపవు. అయితే ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే యెరుగును గాని, యే మనుష్యుడైనను, పరలోకమందు దూతలైనను, కుమారుడైనను ఎరుగరు.''** మత్తయి సువార్త 24, 25 అధ్యాయాలలో యేసు నోవహు దినమును గూర్చియు ఐదుగురు బుద్ధి గల కన్యకలను గూర్చియు, నమ్మకమైన మంచి దాసుడును గూర్చియు ఉపమానములను గూర్చి చెప్పుచూ మనము ఎలా సిద్ధపాటు కలిగియుండ వలెనో తెలియచేస్తూ, నమ్మకమైన, విధేయత కలిగిన వారముగా ఆయనను ప్రేమించి, ఆయన ఆజ్ఞలను గైకొనే వారముగా ఉండాలని చెప్తూ ఉన్నాడు.

కొలస్సీయులకు 4: 6 లో యాంప్లిఫైడ్ బైబిలులో ఈ విధముగా ఉంది. **" ప్రతి మనుష్యునికి ఏలాగు ప్రత్యుత్తర మీయ వలెనో అది మీరు తెలుసుకొనుటకై మీ సంభాషణ ఉప్పు వేసినట్లు యెల్లప్పుడును రుచి గలదిగాను కృపా సహితముగాను ఉండ నియ్యుడి''.** మరొక మాటలో చెప్పవలెనంటే మనము ఎప్పుడూ కూడా దేవుని ఆత్మనుండి వచ్చే మాటలే మాట్లాడలెను. నీవు అలాంటి మాటలు మాట్లాడటం వలన ఫలితాన్ని నీవు వెంటనే చూడవలసిన అవసరం లేదు, కాని దేవుని ఆత్మనుండి వచ్చే మాటలు నిష్ఫలముగా ఆయన యొద్దకు మరలవు. ఆ మాటలు ఉప్పు వలె ఆ వ్యక్తిని భద్రపరచి, దేవుడు నిర్ణయించిన సమయంలో (దేవుని ఆత్మనుండి వచ్చే మాటలు) వారిలో నెరవేరటం జరుగుతుంది.

యెషయా 55: 11 లో దేవుడు ఈ విధముగా చెప్పుచున్నాడు **" అలాగే నా నోటనుండి వచ్చు వచనము ఉండును. నిష్ఫలముగా నా యొద్దకు మరలక అది నాకు అనుకూలమైన దానిని నెరవేర్చును. నేను పంపిన కార్యమును సఫలము చేయును''.** దేవుడు ఆజ్ఞ ఇచ్చి పంపించిన ప్రతి మాట కూడా ఆయన ఉద్దేశ్యమును సఫలము చేసేదిగా ఉంది.

దేవుడు మనలను భూమిమీద ఆయనతో సహా సృష్టి కర్తలుగా ఉండుటకు సృష్టించాడు. నీ సంభాషణ సరియైనదిగా ఉండునట్లుగా దేవుని ఎంత ఎక్కువగా

ఎంత ఎక్కువగా అనుమతి నిస్తావో అంత ఎక్కువ దేవుని శక్తి నీ మాటలలో నీ సంభాషణలో ఉంటుంది. దేవుని ఆత్మనుండి వచ్చే ప్రతి మాట సృజనాత్మకమైనది, అది వ్యర్థము కాదు. దేవుని నామములో దేవుని ప్రవక్తల నుండి వచ్చే మాటలు నిష్ఫలము కాలేదు. ఎందుకనగా అవి దేవుని ఆత్మనుండి వచ్చినవి. బైబిలులో ఏలియా, ఎలీష, సమూయేలు, బాప్తీస్మమిచ్చు యోహాను లాంటి ప్రవక్తలను చూచి నప్పుడు వారు మట్లాడిన ప్రతి మాట దేవుని గూర్చి స్పష్టం చేశాయి. ఆ విధముగా వారు నిజమైన ప్రవక్తలని గ్రహించ గలము. వారు దేవుని ఆత్మనుండి దర్శనాన్ని పొందుకుని మాట్లాడిన వారుగా చూస్తాము. దేవుడు వారిని ఏమి మాట్లాడమని చెప్పియున్నాడో ఆ విధంగానే వారు చేసి యున్నారు.

మనము ఇప్పుడు ఉన్న పరిస్థితిని గురించి చాలా సంవత్సరాల క్రితమే ప్రవచనాలు చెప్పబడ్డాయి. మనము తలంచిన విధముగా కాకుండా దేవుని సమయాన్ని బట్టి జరిగేవిగా ఉన్నాయి. దేవుడు నీతో దేని గురించియైనా చెప్పినప్పుడు అది ఎప్పుడూ జరిగే పని కాదు అన్నట్లుగా నీకు కనబడుతుంది. చాలా సార్లు దేవుడు నీకు వాగ్దానము చేసిన దానికి మొత్తం వ్యతిరేఖముగా ఉన్న పరిస్థితులు నీవు చూస్తావు. ఈ సమయంలో దేవుడు నీతో చెప్పిన దానిమీద నమ్మిక యుంచావో లేదో పరీక్షించ బడతావు. మనము విశ్వాసము ద్వారా నడువ వలసి ఉంది కాని పంచేంద్రియాలను, లోక సంబంధమైన మనసును బట్టి కాదు. సామెతలు 14: 12 లో ఈ విధముగా ఉంది **<u>" ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు. అయితే తుదకు అది మరణమునకు దారి తీయును."</u>** మనము ఆయన ఇచ్చే మాటను గట్టిగా పట్టుకొని, ఆయన మాట నెరవేరుతుంది అని మన హృదయంలో నమ్మ వలసిన వారమై యున్నాము. యిర్మియా 1: 12 లో దేవుడు ఈ విధముగా చెప్పుచున్నాడు **<u>"యెహోవా - నీవు బాగుగా కనిపెట్టితివి, నేను చెప్పిన వాక్యమును నెరవేర్చుటకు నేను ఆతుర పడుచున్నాను".</u>**

1 తిమోతి 6: 3-4 లో ఈ విధముగా ఉంది **<u>" ఎవడైనను మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క హిత వాక్యములను దైవ భక్తికి అనుగుణ్యమైన బోధను అంగీకరింవక, భిన్నమైన బోధనుపదేశించిన యెడల వాడేమియు ఎరుగక తర్కములను గూర్చియు వాగ్వివాదములను గూర్చియు వ్యర్థముగా ప్రయాన పడుచూ గర్వాంధుడగును. వీటి మూలముగా అసూయ, కలహము దూషణలు, దురనుమానములను</u>**

యాకోబు 3: 1-2 లో కూడా ఈ విధముగా ఉంది **<u>" నా సహోదరులారా, బోధకులమైన మనము మరి కఠినమైన తీర్పు పొందుదమని తెలుసుకొని మీలో అనేకులు బోధకులు కాకుండుడి. అనేక విషయములలో మన మందరము తప్పి పోవుచున్నాము. ఎవడైనను మాట యందు తప్పని యెడల అట్టి వాడు లోపము లేని వాడై, తన సర్వ శరీరమును స్వాధీనమందుంచుకొన శక్తిగల వాడగును"</u>** మరొక మాటలో చెప్ప వలెనంటే మన నాలుకలను దేవుడు పరిపాలించు నట్లుగా ఆయనకు అనుమతి నిస్తే మన సర్వ శరీరము దేవుని స్వాధీనములోనికి రాగలదు. దీనిని ధ్యానం చెయ్యాలి, జీర్ణించు కోవాలి, దీనిలో నడవాలి, ఇది మీ జీవితంలో భాగమై ఉండాలి.

ఔను! నీవు కొన్ని సమయాలలో పడిపోతూ ఉండ వచ్చు. అంత మాత్రాన నిన్ను నీవు నిందించుకొని కృంగిపోవలసిన అవసరం లేదు. నీ సంభాషణ సరిగా లేదని దేవుడు తెలియ చేసేవాడుగా ఉన్నాడు, ప్రేమతో నిన్ను సరిచేసే వాడుగా ఉన్నాడు. పశ్చాత్తాపముతో ఆయనను క్షమించమని నీవు అయనను అడిగినప్పుడు ఆయన ఈ పని చేస్తాడు. తరువాత నీవు లేవనెత్తబడి ఆయన మార్గంలోనికి మళ్ళించబడతావు.

2 తిమోతి 1: 13 లో ఈ విధంగా ఉంది **"క్రీస్తు యేసు నందుంచ బడిని విశ్వాస ప్రేమలు కలిగిన వాడవై, నీవు నా వలన వినిన హిత వాక్య ప్రమాణములను గైకొనుము.''** మరియు తీతుకు వ్రాసిన పత్రిక 2: 7-8 లో **" పర పక్షమందుండు వాడు మనలను గూర్చి చెడు మాట యేదియు చెప్ప నేరక సిగ్గు పడునట్లు అన్నిటి యందు నిన్ను నీవే సత్కార్యముల విషయమై మాదిరిగా కనబరచుకొనుము. నీ ఉపదేశము మోసము లేనిదిగాను మాన్యమై నదిగాను నిరాక్షేపమైన హిత వాక్యముతో కూడినదిగాను ఉండవలెను''.** దేవుడు ఇంతకముందు కంటె ఎక్కువగా ఆయనను వెతికేవారుగా ఉండాలని కోరుచున్నాడు.

సామెతలు 18: 7 **'' బుద్ధిహీనుని నోరు వానికి నాశనము తెచ్చును వాని పెదవులు వాని ప్రాణమునకు ఉరి తెచ్చును.''** ఇంత స్పష్టమైనది ఇంక ఏదియు లేదు. తరువాత వచనము ఈ విధముగా ఉంది **" కొండెగాని మాటలు రుచిగల భోజ్యము అవి కడుపులోనికి దిగిపోవును''.** ఇదే అధ్యాయము 21 వ వచనములో " **జీవ మరణములు నాలుక వశము దానియందు ప్రీతి పడువారు దాని ఫలము తిందురు''.** ఎంత చక్కని బలమైన మాటలు? కాదా?

సామెతలు 12: 18-19 వరకు ఈ విధంగా ఉంది **" కత్తిపోటు వంటి మాటలు పలుకు వారు కలరు, జ్ఞానుల నాలుక ఆరోగ్య దాయకము. నిజమాడు పెదవులు నిత్యము స్థిరమై యుండును. అబద్ధమాడు నాలుక క్షణమాత్రమే ఉండును.''** సామెతలు 10: 19-21 **" విస్తారమైన మాటలలో దోషము ఉండక మానదు. తన పెదవులను మూసుకొనువాడు బుద్ధిమంతుడు. నీతి మంతుని నాలుక ప్రసస్తమైన వెండి వంటిది. భక్తి హీనుల ఆలోచన వనికిమాలినది. నీతిమంతుని పెదవులు అనేకులకు ఉప దేశించును బుద్ధి లేకపోవుట చేత మూఢులు చనిపోవుదురు.''**

కొంతమంది చాలా ఎక్కువగా మాట్లాడతారు. అలాంటి వారి మాటల్లో దోషముండక మానదు. ఎవరైతే వారి సంభాషణలో ప్రభువు అధికారమునకు చోటు ఇస్తారో వారు తమ పెదవులను అదుపులో ఉంచుకోవడం నేర్చుకుని దేవుని ఆత్మనుండి వచ్చే మాటలనే వారు మాట్లాడతారు. వారు మాట్లాడినప్పుడు ఇతరులకు స్వస్థత, జీవము, మార్పు కలిగిస్తాయి అని వాక్యము చెప్పుచున్నది. దేవుని వాక్యముతో , ఆత్మతో ఐఖ్యపరచ బడి ఉంటారు కాబట్టి వారి మాటలు నిత్య జీవపు మాటలుగా ఉంటాయి మరియు దేవునికి మహిమను తీసుకు వచ్చేవిగా ఉంటాయి.

సామెతలు 10:31-32 లో " **నీతిమంతుని నోరు జ్ఞానోపదేశము పలుకును. మూర్ఖపు మాటలు పలుకు నాలుక పెరికివేయ బడును** ( దేవుడు మూర్ఖులను భూమి మీదనుండి తీసి వేస్తాను అని చెప్తున్నాడు) **నీతి మంతుని పెదవులు ఉపయుక్తములైన సంగతులు పలుకును. భక్తిహీనుల నోట మూర్ఖపు మాటలు వచ్చును''** మరొక మాటలో చెప్ప వలెనంటే మూర్ఖునికి ఉపయుక్తములైన మాటలు తెలియదు. ఎందుకనగా దేవుని వాక్యమును నమ్మట గాని, ప్రేమించుట గాని అతడు చేయడు కాబట్టి. అతడు మాట్లాడే ప్రతి అంశము దేవుని వాక్యానికి విరుద్దంగా ఉంటుంది.

సామెతలు 31: 26-27 లో " **జ్ఞానము కలిగి తన నోరు తెరచును, కృపగల ఉపదేశము ఆమె బోధించును. ఆమె తన యింటి వారి నడతలను బాగుగా కనిపెట్టును. పని చేయకుండ ఆమె భోజనము చేయదు.''** వ్యర్థ ప్రసంగములు, అసంతృప్తి కలిగిన అనేకమంది క్రైస్తవులు ఉన్నారు. వారు మాట్లాడే మాటలలో జీవము లేదు. 2000 సంవత్సరాల క్రితం శాస్త్రులు, పరిసయ్యుల పరిస్థితిని గురించి యేసుక్రీస్తు వారు మత్తయి సువార్త

12:34 లో చెప్పబడినట్లుగా నేటి అనేకమంది క్రైస్తవుల పరిస్థితి ఉంది. “ సర్ప సంతానమా! మీరు చెడ్డవారైయుండి ఏలాగు మంచి మాటలు పలుకగలరు? హృదయ మందు నిండియుండు దానిని బట్టి నోరు మాటలాడును గాదా!

వాక్యమును విన్నంత మాత్రాన సరిపోదు. వాక్యము మనసులో ఉండాలి. వాక్యము ప్రకారము చేయాలి. వాక్యము మన జీవితంలో భాగమైపోవాలి. మన జీవితంలో ప్రతి రోజు వాక్యమును ఆచరణలో పెట్టాలి.

నీ జీవితంలో నీవు ఫలానా విషయము కొరకు కనిపెడు తున్నప్పుడు ప్రభువు కొరకు వెతకాలి. పరిష్కార మార్గము కొరకై దేవుని అడగాలి. ప్రతి సమస్యకు పరిష్కారము బైబిలులో ఉంది. దేవుని వాక్యము అన్నిటినీ కలిగి ఉంది. దేవుని ఆత్మ నీతో వ్యక్తి గతముగా ఆయన వాక్యము ద్వారా మాట్లాడ నివ్వాలి. ఆయన నీతో మాట్లాడినప్పుడు ఆ మాటను గట్టిగా పట్టుకోవాలి. ఆయన యందు నమ్మిక యుంచాలి. ఎందుకంటె సత్యము నిన్ను స్వతంత్రునిగా చేయును.

ఒక సారి దేవుడు నీకు మాట ఇచ్చిన తరువాత, వేరొక వ్యక్తి నీ సమస్యను గురించి నీతో మాట్లాడటానికి ఆశపడినప్పుడు, నీ సమస్యను గురించి వ్యతిరేకమైన సమాచారాన్ని నీవు ఇవ్వవద్దు. కేవలం దేవుడు నీతో చెప్పిన ఆయన మాటను మాత్రమే మాట్లాడు. నీవు పిచ్చివాడవు అని వారు అనుకోవచ్చు అయినా ఫరవాలేదు. దేవుని మాటను మాట్లాడు. నీవు మాట్లాడుతూ ఉన్నప్పుడు ఆయన దానిని నెరవేర్పులోనికి తీసుకు వస్తాడు. యోహాను 14: 12-14 **“నేను తండ్రి యొద్దకు వెళ్ళుచున్నాను గనుక నేను చేయు క్రియలు నాయందు విశ్వాసముంచు వాడును చేయును, వాటికంటె మరి గొప్పవియు అతడు చేయునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మీరు నా నామమున దేని నడుగుదురో తండ్రి కుమారుని యందు మహిమ పరచబడుటకై దానిని చేతును. నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును”** ఆయన చేస్తాడు, ఎందుకనగా మనము ఆయన వలె చేయబడ్డాము ( ఆయన పోలికలో, స్వరూపములో). ఆయన సృష్టికర్త. మనము కూడా సృష్టికర్తలము, మరియు మన నాలుక మన జీవితాన్ని నిర్ణయిస్తుంది. మన సంభాషణ దేవుని ఆత్మనుండి, ఆయన వాక్యమునుండి వచ్చే సరియైన సంభాషణయైతే అది నిష్ఫలము కాదు. మనము మాట్లాడిన మాటలను ఆయన సమయంలో నెరవేర్చేవాడుగా ఉన్నాడు.

దేవుడు ఆయన బిడ్డలను, వాళ్ళ సంభాషణను జీవాన్నిచ్చేదిగా ఉంచడా నికి ప్రయత్నిస్తున్నాడు. మన చుట్టూ అవినీతి, మరణము ఉంది. మన చుట్టూ ఉన్న ప్రజలకు ఈ జీవము అవసరమై ఉంది. చాలా మంది ప్రజలకు దేవుని ఆత్మనుండి వచ్చే సృజనాత్మక మాట అవసరమై ఉంది. లాజరు ఏ విధముగా మరణము నుండి జీవములోనికి వచ్చి యున్నాడో ఆ విధంగా చాలామంది ప్రజలకు జీవములోనికి నడిపించేవారి అవసరత ఉంది. సమరయ స్త్రీని బావి దగ్గర యేసు ప్రభువు వారు దేవుని వాక్యము చెప్పి ఈ విధంగా తన జీవితాన్ని మార్చియున్నారో ఆవిధంగా మారవలసి ఉంది. సమరయ స్త్రీకి ఎంతమంది భర్తలు ఉన్నారో యేసు ప్రభువుకు తెలుసు. ఆయనలో ఉన్న జీవజలపు అవసరత ఆమెకు ఉంది అని కూడా ఆయనకు తెలుసు. ఆమెతో సృజనాత్మక మాటను మాట్లాడి ఆమె జీవితాన్ని మార్చడం జరిగింది.

ఆ విధంగానే నీవు నీ జీవితంలో మార్పును కోరుకొంటున్నావని నాకు తెలుసు. **“ కాబట్టి మీ ధైర్యమును విడిచిపెట్టకుడి, దానికి ప్రతిఫలముగా గొప్ప బహుమానము కలుగును. మీరు దేవుని చిత్తమును నెరవేర్చిన వారై, వాగ్దానము పొందు నిమిత్తము మీకు ఓరిమి అవసరమై యున్నది - ఇక కాలము బహు కొంచెముగా ఉన్నది, వచ్చుచున్న వాడు ఆలస్య**

**ము చేయుక వచ్చును. నా యెదుట నీతిమంతుడైన వాడు విశ్వాస మూలముగా జీవించును గాని అతడు వెనుకతీసిన యెడల అతనియందు నా ఆత్మకు సంతోషముండదు. అయితే మనము వెనుక తీయువారము కాము గాని ఆత్మను రక్షించు కొనుటకు విశ్వాసము కలిగిన వారమైయు న్నాము (హెబ్రీ 10: 35-39).**

ఆయనతో ప్రధమ సంబంధము కలిగియుండు. ఆయన ఉద్దేశ్యము మరియు ఆయన మహిమ కొరకు నిన్ను వాడుకొనునట్లుగా ఆయనను అనుమతించు. భూమి మీద, పరలోకంలో గొప్ప మహిమ కలుగు నట్లుగా నీ ద్వారా ఆయన ప్రేమ, ఆయన వాక్యము, ఆయన ఆత్మను ఇతరులకు ప్రవహించనియ్యి. ఆయన నిన్ను ఎందుకు పిలిచియున్నాడో ఆ ఉద్దేశ్యము నెరవేరడం కొరకు ఆయన ఆజ్ఞలను అనుసరించి నడువు.

నీ సంభాషణ దేవుని వాక్యముతో ఐఖ్యపరచబడినదిగా ఉండుటకు తాళపు చెవి ఏదనగా, నీ సమస్యలు, నీ పరిస్థితులు అన్నిటిని నీ మనసునుండి దూరంగా ఉంచు. బాప్తీస్మమిచ్చు యోహాను ఈ విషయాన్ని అవగాహన చేసుకుని యోహాను సువార్త 3: 30 లో ఈ విధంగా అంటున్నాడు, **" ఆయన హెచ్చ వలసి యున్నది, నేను తగ్గవలయున్నది''.** నీవు దేవునికి ప్రధమ స్థానమునిచ్చి, ఆయనతో ఎక్కువ సమయము గడుపుచున్నప్పుడు మాత్రమే ఈ విధంగా చెప్పగలవు.

ఈ వారములో దేవుని ఆత్మకు ఎన్నిసార్లు భంగం కలిగించావో లెక్కపెట్టుకో. నిన్ను నీవు నిందించుకోవద్దు. నీవు ఏ స్థితిలో ఉన్నావో దేవుడు చూపించులాగున, నీ నాలుకను ఆయన స్వాధీనములో ఉంచులాగున ఆయనకు అను మతినియ్యి.